RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 44 | మార్చి 02 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 44 | March 02 Monday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు 2

## సీఎం రేవంత్ రెడ్డి

# తెలుగువారు అప్రమత్తంగా ఉండండి



**హైదరాబాద్ జనసంఘర్షణ**

పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయా దేశాల్లో ఉన్న తెలుగు వారంతా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా, క్షేమంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. యుద్ధ వాతావరణం, పలు దేశాల విమానాశ్రయాలను మూసివేసిన పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్, దుబాయ్ తదితర దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారు ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల దౌత్య కార్యాలయాల మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఈ అత్యవసర పరిస్థితులపై ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం కేంద్రాన్ని కోరారు. భారతీయుల రక్షణ, భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను, పరిస్థితులను దౌత్య కార్యాలయాల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ భారత్‌కు తరలించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్‌కు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాయమాటలు నమ్మి తమ ప్రైవేట్ ఉద్యోగాలు వదులుకొని వచ్చిన లైసెన్స్

➢ మిగతా 2వ పేజీలో..

# సర్వేయర్లకు మంచి జీతం ఇవ్వాలి

## మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్ జనసంఘర్షణ**

బీటెక్ లాంటి ఉన్నత చదువులు చదివిన యువత, ప్రభుత్వంలో మంచి ఉద్యోగం, గౌరవ వేతనం వస్తుందన్న ఆశతో తాము అప్పటికే చేస్తున్న ప్రైవేట్, ఐటీ ఉద్యోగాలను సైతం వదులుకొని వచ్చారని హరీశ్ రావు గుర్తుచేశారు. "భూ భారతి పథకం కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6500 మంది విద్యావంతులను లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపిక చేశారు. స్వయంగా సీఎం, రెవెన్యూ మంత్రులు మంచి వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు. శిక్షణలు ఇచ్చి, పరీక్షలు పెట్టి, ప్రమాణ స్వీకారాలు కూడా చేయించారు. కానీ, పనుల్లోకి చేరాక మాట తప్పి మోసం చేశారు," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే చేసినందుకు ఎకరానికి కేవలం పది రూపాయల కమిషన్ ఇస్తామని చెప్పడం విద్యావంతులను ఘోరంగా అవమానించడమేనని

➢ మిగతా 2వ పేజీలో..

## ప్రతీకారానికి దిగితే

# తీవ్ర పరిణామాలు

## ఇరాన్‌ను హెచ్చరించిన ట్రంప్




**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి అనంతరం అమెరికా, ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఆ దేశ ప్రభుత్వం హెచ్చరికలు చేసిన నేపథ్యంలో ట్రంప్ స్పందించారు. ఇరాన్ ప్రతీకారానికి దిగకపోవడమే మంచిదని అన్నారు. ప్రతిదాడులు చేస్తే పరిణామాలు మరింత తీవ్రంగా ఉంటాయని, ఈసారి ఊహించని రీతిలో దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇరాన్ ప్రతిదాడులకు పాల్పడితే తమ నుంచి ఈసారి స్పందన మరింత ఎక్కువగా ఉంటుందని, చరిత్రలో ఎవరూ ఇప్పటి వరకు ఉపయోగించని విధంగా భారీ ఎత్తున సైన్యంతో దాడులకు పాల్పడుతామని అన్నారు. ఈ మేరకు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అంతకు ముందు ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ), ఇస్లామిక్ రిపబ్లిక్ ఆర్మీ తమ నాయకుడి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ అమెరికా, ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని, వారు ఖమేనీ మృతికి మూల్యం చెల్లించుకోవాల్సిందేనని ప్రకటనను విడుదల చేశాయి. అమెరికా చర్యలు హద్దు మీరాయని, వారు అత్యంత క్రూరులుగా మారారని, చరిత్రలో ఇలాంటి హేయమైన చర్యను ఎన్నడూ చూడలేదని పేర్కొన్నాయి. ఖమేనీ చూపిన బాటలోనే తాము నడుస్తామని స్పష్టం చేశాయి. కాగా ఖమేనీ హత్యకు నిరసనగా ఆదివారం

➢ మిగతా 2వ పేజీలో..

# తెలంగాణాలో రాహుల్ గాంధి పర్యటన



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం, మార్చి 2, 2026న వికారాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా పాల్గొననున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్ వేదికగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

ఉదయం 8.45 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన నివాసం నుంచి రోడ్డు మార్గాన శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయలుదేరుతారు.

➢ మిగతా 2వ పేజీలో..

# మరోసారి పాకిస్తాన్ కవ్వింపు చర్యలు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

జమ్ము కశ్మీర్‌లో సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వెంట మరోసారి దాయాది దేశం పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. పూంచ్ జిల్లాలోని దిగ్వార్ సెక్టార్‌లో ఆదివారం పాకిస్తాన్‌కు చెందిన అనుమానాస్పద డ్రోన్లు భారత గగనతలంలోకి చొరబడ్డాయి. ఫార్వర్డ్ పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికులు ఆకాశంలో డ్రోన్ల అసాధారణ కదలికలను గమనించి వెంటనే అప్రమత్తమయ్యారు. పరిశీలనలో అవి పాక్ భూభాగం నుంచి వచ్చిన డ్రోన్లుగా నిర్ధారణ కావడంతో భద్రతా దళాలు గాల్లోకి పన్నెండు రౌండ్లకు పైగా కాల్పులు జరిపాయి. కాల్పుల ధాటికి డ్రోన్లు పాక్ ఆక్రమిత కశ్మీర్ వైపు తిరిగి వెళ్లిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని వారు స్పష్టం చేశారు. ఇదే ప్రాంతంలో గత మూడు రోజుల వ్యవధిలో ఇలాంటి ఘటన జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

➢ మిగతా 2వ పేజీలో..

# తెలుగువారు అప్రమత్తంగా ఉండండి

**మొదటిపేజీ తరువాయి..** సర్వేయర్లను రాష్ట్ర ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైసెన్స్ సర్వేయర్ల ప్రతినిధులు ఆయనను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. వారి ఆవేదనను విన్న హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ వారికి పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# సర్వేయర్లకు మంచి జీతం ఇవ్వాలి

**మొదటిపేజీ తరువాయి..** హరీశ్ రావు మండిపడ్డారు. "ఏడాది పొడవునా కష్టపడి రెండు వేల ఎకరాలు సర్వే చేసినా వచ్చేది కేవలం 20 వేల రూపాయలేనా? ఇదేనా రేవంత్ రెడ్డి యువతకు ఇచ్చే ఉపాధి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. సర్వేయర్లను మండల ఆఫీసుల్లో ఉచితంగా కూలీల్లా వాడుకుంటూ శ్రమదోపిడీకి పాల్పడటం దుర్మార్గమన్నారు. గత ఏడాది కాలంగా ఎలాంటి జీతం లేక, సరైన పని కల్పించక 6500 మంది సర్వేయర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల పేరుతో ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకోకుండా.. ఇచ్చిన మాట ప్రకారం వారికి తక్షణమే గౌరవ వేతనం ఇవ్వాలని, వారి ఉద్యోగాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లైసెన్స్ సర్వేయర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వారి పక్షాన రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, సర్వేయర్లకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన వారికి భరోసా ఇచ్చారు.

## ప్రతీకారానికి దిగితే తీవ్ర పరిణామాలు

**మొదటిపేజీ తరువాయి..** ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. గల్ఫ్ దేశాల్లో ఉన్న అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులను ప్రారంభించింది. దీంతో స్పందించిన అమెరికా ఆ దాడులను తిప్పికొట్టింది.

# తెలంగాణాలో రాహుల్ గాంధి పర్యటన

**మొదటిపేజీ తరువాయి..** ఉదయం 9.15 నుంచి 9.30 గంటల మధ్య శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలుకుతారు. ఉదయం 9.40 గంటలకు ఇద్దరు నేతలు శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు పయనం అవుతారు. ఉదయం 10.00 గంటలకు వికారాబాద్‌లోని ఎస్ఏపీ (శ్యాస్రా) ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.15 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి అనంతగిరి హిల్స్‌లోని హరిత వ్యాలీ రిసార్ట్స్‌కు చేరుకుంటారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.20 గంటల వరకు ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 4.20 గంటలకు తిరిగి హరిత రిసార్ట్స్ నుంచి బయలుదేరి ఎస్ఏపీ కళాశాల హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. సాయంత్రం 4.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా తిరిగి శంషాబాద్ విమానాశ్రయానికి పయనమై, 4.50 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి సీఎం జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకుంటారు. ముఖ్యమంత్రికి 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రత ఉన్న నేపథ్యంలో, పోలీసు యంత్రాంగం, జిల్లా అధికారులు వికారాబాద్‌లో పటిష్ట బందోబస్తు, తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

# మరోసారి పాకిస్తాన్ కవ్వింపు చర్యలు

**మొదటిపేజీ తరువాయి..** ఫిబ్రవరి 27న కూడా పూంచ్ సెక్టార్‌లో సరిహద్దు రేఖ సమీపంలో ఒక డ్రోన్ కనిపించగా, భారత సైన్యం కాల్పులు జరిపి దాన్ని తరిమికొట్టింది. వరుసగా డ్రోన్ చొరబాట్లు చోటుచేసుకుంటుండటంతో సరిహద్దు భద్రతా దళాలు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. డ్రోన్ల ద్వారా భారత భూభాగంలోకి ఆయుధాలు, మందుగుండు సామగ్రి లేదా మాదకద్రవ్యాలను చేరవేసే ప్రయత్నం ఉండవచ్చని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. తాజా ఘటనలో డ్రోన్ల ద్వారా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు జారవిడిచారా అన్న దానిపై బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఇరాన్--ఇజ్రాయెల్, పాక్--ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత కట్టుదిట్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఆపరేషన్ సిందూర్ తర్వాత సరిహద్దుల్లో కొంతకాలంగా ఉద్రికత్తలు తగ్గాయి. అయితే, ప్రస్తుతం మళ్లీ పాకిస్తాన్ కవ్వింపులకు పాల్పడుతోంది.

## బాణాసంచా పేలుడు ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి

**బాధితులకు అండగా ఉంటామని ప్రకటన**

**వైద్యసేవలను అందుబాటులో ఉంచాలన్న సత్యకుమార్**

**అమరావతి, ఫిబ్రవరి28 :** కాకినాడలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై పలువురు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారికి నివాళులర్పించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలువురు మృత్యువాతపడటం మాటలకందని విషాదమన్నారు. మృతులకు నివాళులర్పించారు మంత్రి. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటనపై మంత్రి సత్య కుమార్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్యశాఖ సెక్రటరీ, డీఎంఈ, డీఎంహెచ్ఓలకు ఆదేశాలు జారీ చేశారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని సంఘటనా స్థలానికి వెంటనే పంపాలని.. అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. కార్మికుల మృతి వార్తపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఘటనా స్థలిలో సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రమాదకర యూనిట్లలో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ప్రత్యేక భద్రతలు, తనిఖీలు నిర్వహించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ఘోర ప్రమాదంపై ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఘటనా స్థలానికి వైద్యులను పంపించి తక్షణ వైద్య సాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు. పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కార్మికుల మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి హుటాహుటిన వేట్లపాలెంలో పేలుడు ఘటన స్థలానికి హోంమంత్రి బయలుదేరారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు హోం మంత్రి అనిత ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు.

## వేట్లపాలెం ఘటనపై డిప్యూటి సిఎం దిగ్భ్రాంతి

**బాధితులకు పూర్తి అండగా ఉంటామని ప్రకటన**

**కాకినాడ, ఫిబ్రవరి28 :** కాకినాడ జిల్లాలో ఓ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడులో 21 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన సమయంలో 30 మంది కార్మికులు బాణసంచా కేంద్రంలో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన ఆయన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా కల్పించారు. ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నానని అన్నారు. కాకినాడ కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారని తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారన్నారు. ఈ పేలుళ్లకు కారణాలపై విచారణ చేస్తున్నామని అన్నారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేశ్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ రక్షణమంత్రి హతం ప్రకటించిన ఇజ్రాయిల్

**టెహ్రాన్, ఫిబ్రవరి28 :** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా శనివారంనాడు చేపట్టిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇజ్రాయెల్ మిటలరీ ఆపరేషన్స్ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. అయితే దీనిపై ఇరాన్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అమీర్ నాసిర్జాదే 2024 ఆగస్టు నుంచి ఇరాన్ రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇరానియన్ సాయుధ దళాల డిప్యూటీ ఆఫ్ స్టాఫ్‌గా, ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా సేవలందించారు. ఇదే దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమామండర్ మహమ్మద్ పాక్పౌర్ కూడా మరణించినట్టు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్ వర్గాలు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. ఇరాన్ మాత్రం ఇంకా స్పందించాల్సి ఉంది. ఇరాన్ నాయకులే లక్ష్యంగా ఇజ్రాయెల్-అమెరికా టెహ్రాన్‌పై దాడులకు దిగాయి. టెహ్రాన్‌లోని మొత్తం 30 ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ నివాసాన్ని టార్గెట్ చేసుకుని ఇజ్రాయెల్ దళాలు దాడులకు దిగాయి. అయితే ఖమేనీ అంతకు ముందే సురక్షితంగా తప్పించుకున్నట్టు సమాచారం. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ లక్ష్యంగానే ఈ దాడులు జరిగినట్టు కథనాలు వెలువడుతున్నాయి.

# ఇరాన్‌పై విరుచుకు పడుతున్న బాంబులు

**దాడిలో టాప్ కంమాండర్‌ను లేపామన్న ఇజ్రాయిల్**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి28** మిడిల్ ఈస్ట్ లో యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో యుద్ధం ప్రారంభించిన ఇజ్రాయెల్, అమెరికా దళాలు.. ఇరాన్ ఆర్మీ బేస్ క్యాంపులు, కీలక నేతల ఇండ్లే లక్ష్యంగా దాడులకు దిగాయి. హోరాహోరీగా సాగుతున్న యుద్ధంలో ఇరాన్ టాప్ కమాండర్ ను లేపేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. శనివారం ఇజ్రాయెల్ దాడిలో.. ఇస్లామిక్ రివొల్యూషనరీ గార్డ్ కాప్స్ కమాండర్ మొహమ్మద్ పక్‌పోర్ చనిపోయినట్లు ఇజ్రాయెల్ అధికారిక మీడియా ప్రకటించింది. ఇరాన్ అత్యంత శక్తివంతుల్లో ఒకరైన పక్పోర్.. కమాండర్ గా నియమితులై 260 రోజులైనట్లు పేర్కొంది. అయితే ఇరాన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ 2025లో అప్పటి కమాండర్ హుస్సేన్ సలామిని తొలగించిన తర్వాత, పాక్‌పూర్‌ను మేజర్ జనరల్ హోదాకు ప్రమోట్ చేశాడు. తమపై దాడికి ప్రయత్నిస్తే వెంటనే ప్రతిస్పందిస్తామని గత నెలలోనే, పక్‌పూర్ ఇజ్రాయెల్ , అమెరికాలను హెచ్చరించాడు. మేం సిద్ధంగా ఉన్నాం.. ట్రిగ్గర్‌పై వేలు పెట్టి రెడీ ఉంచాం.. జస్ట్ నొక్కడమే.. అని హెచ్చరికలు జారీ చేశాడు. ఇస్లామిక్ రిపబ్లిక్ రాజకీయ వ్యవస్థను రక్షించే పనిలో, దేశ భద్రత విషయంలో

# రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతిభద్రతలు

**ఎమ్మెల్యే కాటిపల్లికే రక్షణ లేకుండా పోయింది**

**అసెంబ్లీలో కామారెడ్డి వ్యవహారంపై నిలదీస్తాం**

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టీకరణ**

**కామారెడ్డి, ఫిబ్రవరి28 :** తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి రమణారెడ్డి గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

రానున్న అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్‌కర్నూర్‌లో జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు అధికారంలో ఉండే అర్హత కాంగ్రెస్‌కు లేదని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హోంశాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బాన్సువాడలో ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడిందని దుయ్యబట్టారు. హిందూ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 13 మంది ఆర్ఎస్ఎస్ వాళ్లని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం దారుణమని అన్నారు. రైతు బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అసెంబ్లీలో రైతుల కోసం కొట్లాడతామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## చంద్రగిరి వద్ద రోడ్డు ప్రమాదం

**ముందు వెళుతున్న కారును వేగంగా ఢీకొన్న మరో కారు**

**ప్రమాదంలో భార్యాభర్తలు మృతి**

**తిరుపతి, ఫిబ్రవరి28 :** చంద్రగిరి మండలం మామండూరు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదం కన్నీళ్లు తెప్పించింది. రెండు కార్లు ఢీకొన్న యాక్సిడెంట్.. అత్యంత ఘోరంగా ఉంది. హైదరాబాద్ నుంచి అరుణాచలం వెళ్లి.. శివయ్య దర్శనం చేసుకుని తిరిగి మళ్లీ హైదరాబాద్ వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. మామండూరు జాతీయ రహదారిపై.. వేగంగా వెళుతున్న ఓ కారు.. ముందు వెళ్తున్న కారును ఢీకొట్టింది. ఆ సమయంలో హైదరాబాద్ కు చెందిన కారు పల్టీలు కొడుతూ.. రోడ్డుకు అవతలి వైపున పడింది. కారు పల్టీలు కొడుతూ వెళ్లటంతో.. కారులోని ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చనిపోయారు. వీళ్లిద్దరూ భార్యభర్తలు. వీరిని అశోక్, చంద్రకళగా గుర్తించారు పోలీసులు. మిగతా నలుగురిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వాళ్లకు గాయాలు తీవ్రంగా ఉన్నాయని డాక్టర్లు స్పష్టం చేశారు. అరుణాచలం నుంచి తిరిగి హైదరాబాద్ వెళుతున్న సమయంలో ఈ యాక్సిడెంట్ అయినట్లు చెబుతున్నారు గాయపడిన బాధితులు. యాక్సిడెంట్ స్పాట్ భయానకంగా ఉంది. పెద్ద కారు పల్టీలు కొడుతూ రోడ్డుకు అవతలివైపు పడటం అంటే.. కార్లు ఏ స్పీడ్ లో ఉన్నాయని తెలుస్తుందన్నారు పోలీసులు. మరో కారు ఢీకొనటం వల్ల ఈ యాక్సిడెంట్ అయ్యింది అంటున్నారు పోలీసులు. కేసు నమోదు చేసి.. తప్పు ఎవరిది అనేది తేలుస్తామని ప్రకటించారు పోలీసులు.

# ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

**40మంది మృతి చెందినట్లు సమాచారం**

**చాలామందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి28 :** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది. ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది.

# ఉచిత నేత్ర పరీక్ష శిబిరాన్ని ప్రారంభించిన గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్..

హైదరాబాద్ బ్యూరో / మార్చి 01( జనసంఘర్షణ )

ఆధ్య ఐ కేర్ హాస్పిటల్ వారి నేతృత్వంలో వాసవి ట్యూషన్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి చూపు పరీక్ష శిబిరాన్ని ఆదివారం గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కంటి చూపు లోపించిన పేదలకు నేత్ర పరీక్షలు నిర్వహించి వారికి కళ్లద్దాలు, మందులను ఉచితంగా అద్దచేసే సేవా కార్యక్రమం చేపట్టిన ఆధ్య ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ పల్లవి రెడ్డికి, కార్యక్రమాన్ని వాసవి ట్యుషన్స్ వారి ప్రభు కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినదుకు వారినీ, ఇతర సిబ్బందిని అభినందించారు. డివిజన్ లోని ప్రజలు ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాలని మాజీ కార్పొరేటర్ పావని అన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి




చంద్, శ్రీకాంత్, దామోదర్, రాజు, పి.నర్సింగ్ రావు, ఆనంద్ రావు, సాయి కుమార్, జ్ఞానేశ్వర్ ,సతీష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- సీనియర్ల ర్యాగింగ్ ఆరోపణలు

భద్రాద్రి కొత్తగూడెం.ఇల్లెందు ప్రతినిధి. ( జన సంఘర్షణ )

మహబూబాబాద్ జిల్లా, మార్చి 1: గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం ఉదయం షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. 8వ తరగతి విద్యార్థిని సీనియర్ల ర్యాగింగ్ కారణంగా మనస్తాపానికి గురై, 16 ఐరన్ మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బొల్లెపల్లి గ్రామానికి చెందిన ఈ విద్యార్థిని పాఠశాల సిబ్బంది త్వరగా గమనించి, సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు చికిత్స కొనసాగుతోంది. ర్యాగింగ్ ఆరోపణలపై పాఠశాల యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, స్థానికులు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వేయాలని కోరుతున్నారు. ఈ సంఘటన విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణ, కౌన్సెలింగ్ వ్యవస్థల అవసరాన్ని మరోసారి హైలైట్ చేసింది.




# స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలి

- ఎల్లవేళల అందుబాటులో ఉంటాం
- పట్టణాల సమస్యల పరిష్కారం ప్రాధాన్యం
- కామారెడ్డి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మేయర్, చైర్ పర్సన్,కౌన్సిలర్ల కు ఘన సన్మానము !!

కామారెడ్డి . మార్చ్ 1 (జన సంఘర్షణ )

ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యాక స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలనీ ప్రజలకు సేవ చేయడంలోనే సంతోషం ఉందని నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్ అన్నారు. నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి రమేష్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, నిజామాబాద్ కార్పొరేటర్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు, బాన్సువాడ, ఎల్లారెడ్డి కౌన్సిలర్లకు ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. సన్మాన సభలో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ ప్రజలకు పట్టణవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయడంలో సంతోషం ఉందన్నారు. నిజామాబాద్ కామారెడ్డి పట్టణాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. సమాజ సేవ చేసే వారికి ఓటమి ఉండదన్నారు. రూపాయి ఖర్చు లేకుండా సేవ చేయడంతో మేయర్ పీఠం ముదిరాజ్ బిడ్డగా అవకాశం వచ్చిందని నిజామాబాద్ మేయర్ ఉమారాణి కరాటే రమేష్ అన్నారు. సేవ చేయడం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అవకాశం ప్రజాప్రతినిధులుగా తమకు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అండతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ గౌడ్ షబ్బీర్ అలీ సహకారంతో మేయర్ మున్సిపల్ చైర్మన్ పదవులు వచ్చయన్నారు. పట్టణ ప్రజల సమస్యల




పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. ముదిరాజులను బీసీ డీ నుండి ఏ గ్రూపు ఏ గ్రూపులోకి మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య గృహిణి అయిన తనకు కీలకమైన ముఖ్యమైన నిజామాబాద్ మేయర్ పదవి దొరకడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. స్వార్థం లేకుండా సేవలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్యులకు గృహిణులకు కీలక పదవులు దొరకడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనీ నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహిస్తానన్నారు. నిజామాబాద్ మేయర్ పేరు తన పేరు ఉమారాణి కావడం, ఇద్దరం నిజామాబాద్ కు కామారెడ్డికి ప్రథమ పౌరురాలు కావడం యాదృచ్ఛిక మన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మేయర్ చైర్ పర్సన్ పదవులు పొందడం సంతోషమని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి అన్నారు. కామారెడ్డి పట్టణాన్ని కులమతాలకతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. విద్యతో జాతి అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షులు మహేష్ గౌడ్ అడ్వైజర్ షబ్బీర్ ల సహకారంతో తమకు పదవులు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ముదిరాజులలో సంఘటితం, ఐక్యత కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యధిక ముదిరాజులు పేదలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్, నిజామాబాద్ కార్పొరేటర్ మటము పవన్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు పిట్ల వేణుగోపాల్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, కాళ్ల రాజమణి గణేష్, దాకి అరవింద్, సునుగురి భాను ప్రకాశ్, బాన్సువాడ కౌన్సిలర్ లింగమేశ్వర్, ఎల్లారెడ్డి కౌన్సిలర్ దుంపల మంజుల శంకర్ లకు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మూడు ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, నీలకంఠం జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, బట్టు విట్టల్, పట్టణ అధ్యక్షులు కాళ్ల గంగారాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘ నాయకులు పిల్లి మల్లేష్, చింతల రమేష్, గోలివాడ శంకర్, గోలివాడ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో మన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు గౌరవ బాన్సువాడ శాసన సభ్యులు నిరంతర సేవలు..

బాన్సువాడ: మార్చ్ 01 (జనసంఘర్షణ)

బాన్సువాడ అభివృద్ధి ప్రదాత పోచారం శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద సాయిలు (డ్రైవర్) పెద్ద కూతురు యొక్క పెళ్లికి పత్రిక గ్రామ పెద్దల సమక్షంలో ఆహ్వానించడం జరిగింది. ఆలాగే గ్రామంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేయడం తర్వాత బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కాసుల రోహిత్‌కి పెళ్లికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోర్లం గ్రామ సర్పంచ్ మన్నే రమేష్, బోర్లం గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు పర్వారెడ్డి, మాజీ సర్పంచ్ కె.శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ ఎన్. నర్సింలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సతీష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్, వార్డు సభ్యులు గాండ్ల సాయిలు, సత్యం, మోచి గంగారాం, సిద్ధు, నాయకులు గోపనపల్లి సాయిలు, సుభాష్ గౌడ్, భారత్ సెట్ ,మన్నే భూషణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా ముత్యాల పోచమ్మ బోనాలు..





బాన్సువాడ: మార్చ్ 01 (జనసంఘర్షణ)

కొయ్యగుట్ట. ముత్యాల పోచమ్మ బోనాల వేడుకలు ఆదివారం వైభవంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఆలయాన్ని పచ్చని తోరణాల పుష్పాలతో శోభయమానంగా అలంకరించారు. ఆదివారం ఉదయం పురోహితునిచే ప్రత్యేక పూజలు, అభిషేకం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకున్నారు. మధ్యాహ్నం మహిళలు పట్టు వస్త్రాలు ధరించి బోనం కుండాలను అలంకరించి ర్యాలీగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ర్యాలీలో డబ్బులు వాయిద్యాలతో ఆకర్షణగా నిలిచాయి.

# తుజాల్ పూర్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్..

బిబిపేట: మార్చ్ 01 (జనసంఘర్షణ)

బీబీ పేట మండలంలోని తుజాల్ పూర్ గ్రామంలో హైందవ సేవా ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో మంచి నీళ్ల చలివేంద్రాన్ని సర్పంచ్ ప్రవిత గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎండాకాలంలో ప్రయాణికులకు త్రాగునీటి వసతి కల్పించడం కోసం మానవసేవయే మాధవసేవ అనే స్ఫూర్తితో ప్రజల దాహార్తి తీర్చడం కోసం సహాయ సహకారాలు చేస్తున్న హైందవ సేవ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అన్ని దానాలలో ఒకటైన నీళ్లదానం చాలా గొప్పదని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హైందవ సేవ సభ్యులు సాయికిరణ్ గౌడ్, పరశురాములు, స్వామి, ఆనంద్, కనకరాజ్, శ్రీనివాస్, సూర్యం, ప్రశాంత్, భాను పాల్గొన్నారు.




# అన్యమత ప్రచారంపై విచారణ చేపడుతున్నాం

రాజంపేట : మార్చ్ 01 (జనసంఘర్షణ)

రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హోమియోపతి వైద్యరాలు పద్మశ్రీ మత ప్రచారం నిర్వహిస్తున్నారన్నా విషయంపై విచారణ చేపడుతున్నామని జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్ తెలిపారు. పూర్తి నివేదిక అనంతరం వరంగల్ లోని రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ (ఆయుష్) అధికారులకు నివేదిక పంపుతామని అనంతరం వారి ఆదేశాల మెరకు చర్యలు తీసుకుంటా మన్నారు.




# 8మంది ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెనింగ్..

లింగంపేట్: మార్చ్ 01 (జనసంఘర్షణ)

లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో డాక్టర్ పైడి ఎల్లారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, మార్పు కోసం ఒక్క అడుగు అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం 8 మంది ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ తీయించి, మొదటి ప్రీమియం క్రింద వెయ్యి రూపాయలు అకౌంట్ లో జమచేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తోట సాయులు మన్నె కృష్ణ మాట్లాడుతూ 2026 జనవరి నుండి ఇప్పటి వరకూ ఈ గ్రామంలో జన్మించిన అడబిడ్డలకు సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెన్ చేయించి అందులో మొదటి ప్రీమియం 1000 రూపాయలను జమ చేయిస్తున్నట్లు తెలిపారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా అప్పుడే పుట్టిన పాప నుండి 10 సంవత్సరాల లోపు ఉన్నటువంటి ఆడపిల్లలకు ఇందులో నేలకు 250నుండి సంవత్సరానికి లక్ష యాభైవేల రూపాయలు దాటకుండా జమ చేసుకోవచ్చని, ఆడపిల్ల భవిష్యత్తు బాగుండాలంటే ఈ లాంటి పథకాలలో చేరి వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరుకోవాలని చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో ముకుందరెడ్డి, మామిడి సాయులు,శ్రీనివాస్ రెడ్డి,పెద్దోల్ల రాజేష్, సుబాష్, సంపత్ గౌడ్, బాస్కర్ చారి, క్రిష్ణచారి, మెకిరె బాబు, సాయులు, నవీన్, ప్రసాద్ గౌడ్ సత్యనారాయణ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు ఎట్లా వస్తావ్

హైదరాబాద్ సిటిబ్యూరో మార్చ్ 1( జనసంఘర్షణ )

తెలంగాణ నిరుద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చకుండా తెలంగాణలో కి ఎట్లోస్తావ్ రాహుల్ గాంధీ గారు. మీరు మా లైబ్రరీ దగ్గరకి వచ్చి మీరు మాకు ఇచ్చిన హామీలను నమ్మి మీ కాంగ్రెస్ పార్టీని ఓట్లు వేసి గెలిపించి మోసపోయాం. రెండేళ్లు గడుస్తున్న ఒక్క జనరల్ నోటిఫికేషన్ లేదు 14మంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైన మీరు తెలంగాణ గడ్డపై అడుగుపెట్టాలంటే తక్షణమే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీచేసి తెలంగాణలో అడుగుపెట్టాలని లేదంటే రాహుల్గందిని తెలంగాణ గడ్డపైనా అడుగుపెట్టనివ్వమని ఖచ్చితంగా అడ్డుకుంటామని చిక్కడపల్లి లైబ్రరీ జేఏసీ నాయకులు తెలిపారు...



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
02 మార్చి 2026

# దేశయిపేట్‌లోని డిగ్రీ కాలేజ్ వద్ద విషాద ఘటన

- కాలేజ్ భవనం నుంచి దూకి ఉద్యోగి ఆత్మహత్య
- కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణమని అనుమానాలు?

కామారెడ్డి జిల్లా . నస్రుల్లాబాద్ .(జన సంఘర్షణ )

కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాలలో రికార్డు అసిస్టెంట్గా పనిచేస్తున్న షేక్ హైమద్ శనివారం కళాశాల భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణం అని భావిస్తున్నారు. మరొకవైపు ప్రమాదవశాత్తు జారిపడ్డ అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.కళాశాల భవనం పై అంతస్తు నుండి కింద పడడంతో తీవ్ర గాయాలపాలై, ఘటనాస్థలంలోనే మృతి చెందినట్లు సమాచారం. షేక్ హైమద్‌గా బాన్సువాడ వ్యక్తిగా గుర్తించారు. ప్రమాదవశాత్తూ జరిగిందా లేదా ఇతర కారణాలున్నాయా అన్న విషయంపై స్పష్టత లేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.ఈ ఘటనతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది..




# కిస్టోన్ కంపెనీ తీరుపై నిరసనగా అక్బర్ నగర్ గ్రామ ప్రజలు రాస్తారోకో

రుద్రూర్ . మార్చ్ 1 (జన సంఘర్షణ )

కీస్టోన్ కంపెనీ నిర్వాహకులు అదేవిధంగా ఖాద్రీ తీరు సరిగా లేదు పక్షపాత ధోరణి అవలంబిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారకులు అవుతున్నారు. నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం అక్బర్ నగర్ గ్రామ ప్రజలు కీస్టోన్ కంపెనీ తీరుపై మండిపడుతూ గ్రామంలోని ఫుడ్ టెక్నాలజీ కళాశాల ఎదుట రాత్రిపూట పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా కార్యక్రమం నిర్వహించారు, కీస్టోన్ కంపెనీ తీరుపై గ్రామ ప్రజలు కన్నీర చేసి రోడ్డు ప్రమాదాలకు కారకులు అవుతున్నారని పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. ఈ సందర్భంగా సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ద్విచక్ర వాహన పదారుడు రోడ్డుపై నిర్లక్ష్యంగా మొరం కుప్పలు వేయడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో ఉన్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కీ స్టోన్ కంపెనీ వారు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ రోడ్డుపై ఇష్టానుసారంగా మొరం వేశారని, ఫారం గేటు వద్దా మూలమలుపు ఉన్నప్పటికీ పట్టించుకోకుండా ఎలాంటి ప్రమాదపు బోర్డు పెట్టకుండా, మొరం కుప్పలు వేయడం వల్ల సుమారు 8 మంది రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్రంగా గాయాలపాలు అయ్యారని దీనికి నిర్లక్ష్యం కంపెనీ వారు అయితే మరొకవైపు ఆర్ అండ్ బి అధికారులు కూడా అని ప్రజలు మండిపడ్డారు . కిస్టోన్ కంపెనీ నిర్వాహకులు అదేవిధంగా ఆర్ అండ్ బి అధికారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనేక రోజుల నుంచి కీస్టోన్ కంపెనీ వారు ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని ఎలాంటి ప్రమాదపు సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడం అదేవిధంగా రోడ్డు పనులు జరుపుతూ ఉండగా నీరు పోయకపోవడం వల్ల దుమ్ము వస్తుందని వీటన్నిటికీ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని తత్ఫలితంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది గాయాలపాలు అవ్వడమే కాకుండా కొంతమంది మృత్యువాత పడుతున్నారని అయినప్పటికీ పట్టించుకోకపోవడం విడ్డూరమని మండిపడ్డారు.కీ స్టోన్ కంపెనీ సూపర్వైజర్ గా పని చేసే ఖాద్రి తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇష్టానుసారంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారకులు అవుతున్నారని గ్రామస్తులు మండిపడ్డారు.





కిస్టోన్ కంపెనీ సూపర్వైజర్ ఖాద్రి తో పాటు ఇతరులు రావాలని అదే విధంగా ఆర్ అండ్ బి అధికారులు రావాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. వారు వచ్చేంతవరకు సమాధానం చెప్పేంతవరకు వారిపై యాక్షన్ తీసుకునే అంతవరకు తాము రాస్తారోకో కార్యక్రమాన్ని విరమించబోమని ఆందోళన కార్యక్రమాన్ని విరమించుకోమని గ్రామస్తులు పట్టుబట్టారు. రుద్రూరు ఎస్సై సాయన్న అదే విధంగా పోలీసు సిబ్బంది అమీర్ తో పాటు కొంతమంది వచ్చి గ్రామస్తులు సముదాయించే యత్నం చేసినప్పటికీ గ్రామస్తులు మాత్రం సముదాయించలేదు, చివరికి ఎస్సై సాయన్న కిస్టోన్ కంపెనీ వారికి వెంటనే మొరం కుప్పలు తొలగించాలని చెప్పడంతో వారు వచ్చి మొరం కుప్పలు తొలగించేలా చేసి సమదయించి ప్రజలను శాంతింప చేశారు, గ్రామంలో ఫారం గేటు నుంచి ఫుడ్ టెక్నాలజీ కళాశాల నుంచి రుద్రూరు వెళ్లే ప్రధాన రహదారి మూలమలుపు చాలా డేంజర్ గా ఉందని అదే మూలమలుపు వద్ద ఇష్టానుసారంగా కీస్టోన్ వారు మొరం కుప్పలు వేయటం వలనే సుమారు 8 మంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని, దీనికి కారణం కీస్టోన్ కంపెనీ వారు, అదే విధంగా ఆర్ అండ్ బి అధికారులని వారిపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొద్దిరోజుల క్రితం వెంకటేశ్వర ఆలయ సమీపంలో సైతం ప్రధాన రహదారిపై ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడడం జరిగిందని, అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వీటికి కారణం కీస్టోన్ కంపెనీ వారు ఆర్ అండ్ బి అధికారులు అని గ్రామస్తులు తెలపడం జరిగింది.

# హిందుత్వం కోసం పోరాడిన మహావీరుడు ఛత్రపతి శివాజీ


- ఎమ్మెల్యే పటేల్


భైంసా, మార్చ్1 (జన సంఘర్షణ)



హిందూ సామ్రాజ్య స్థాపన కోసం ఛత్రపతి శివాజీ మహారాజ్ చేపట్టిన పోరాటం చరిత్ర లో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. భైంసా మండలంలోని పాంగ్రి గ్రామం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమనికి అయన ముఖ్య అతిథిగా హాజరై అయన మాట్లాడారు. ఛత్రపతి చరిత్ర అప్పటి ఇప్పటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఔరంగజేబు లాంటి ఎందరో కృరులను గడగడ లాడించి హిందూ సామ్రాజ్యన్ని స్థాపించిన మహోన్నత వ్యక్తి శివాజీ అన్నారు. అటువంటి మహనీయుని విగ్రహన్ని రాజ కోట తో సహా పాంగ్రి గ్రామం లో ఆవిష్కరించడం శుభపరిణామం అన్నారు.. ఛత్రపతి ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్నందుకు దాడి





బోధన్ . మార్చ్ 1 (జన సంఘర్షణ)

బోధన్ మండలం కండ్గావ్ గ్రామ శివారులో ఇసుక అక్రమ రవాణా ను అడ్డుకున్నందుకు తనమీద కిరణ్ పాటిల్ దాడి చేశారని శుభం పాటిల్ బోధన్ రూరల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. తనపై దాడి జరిగిన సమయంలో టీఎస్ఎండీసీ, రూరల్ పోలీసులు ఉన్నట్లు తెలిపారు. తాను గ్రామ సర్పంచ్ కుమారుడునని చెప్పిన వినకుండా మీ అమ్మ వచ్చి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి, నువ్వేలా అడ్డుకుంటావని దాడి చేశారని తెలిపారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# చిక్కడపల్లి,బాపునగర్ లోని నివాస గృహంలో అగ్ని ప్రమాదం

- బాధితులను పరామర్శించిన బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్

హైదరాబాద్ బ్యూరో మార్చ్ 1( జనసంఘర్షణ )



గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి లోని బాపు నగర్ వద్ద నివాస గృహంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఇంట్లోని ఫ్రెడ్జ్ లో మంటలు అటుకోవడంతో ఇతర ఫర్నిచర్ దగ్ధం అయింది. సమాచారం అందుకున్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డిఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బందినీ అప్రమత్తం చేశారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని మాటలను అర్పారు. ఇంట్లో వుంటున్న వృద్ధురాలు రమ్మదేవినీ పరామర్శించిన వినయ్ కుమార్ స్థానిక యువకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రాణ నష్టం జరగలేదని, స్వల్ప ఆస్తినష్టం సంభవించిందని వినయ్ కుమాం తెలిపారు. ఘటన స్థలంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, యువమొర్చ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, స్థానికులు శ్రీనివాస్, దయానంద్, హరి, నర్సింగ్, కరుణ తదితరులు వున్నారు.

# వీల్ చైర్స్ పంపిణి చేసిన..గాంధీనగర్ మాజీ కార్పొరేటర్ శైలజగోపాల్

హైదరాబాద్ సిటిబ్యూరో మార్చ్ 1(జనసంఘర్షణ )



అంతర్జాతీయ వీల్‌చైర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్, వి.వి.గిరి నగర్‌లో వీల్‌చైర్ పంపిణీ సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ టి. సైలజా గోపాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దివ్యాంగుల సెల్ కన్వీనర్ నాగేశ్వర్ రావు, మాజీ కార్పొరేటర్ టి. సైలజా గోపాల్ కలిసి సీనియర్ డివిజన్ మహిళా నాయకురాలు అయిన సువర్ణ భర్త రమేష్‌కి వీల్‌చైర్‌ను అంద జేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్, సాయి చంద్, శ్రీకాంత్, వి.ఎస్.టి రాజు, దామోదర్, వాణి శాస్త్రి, సురేష్, నవీన్, నర్సింగ్, లక్ష్మీనారాయణ, నర్సింహ, మహిళా కార్యకర్తలు విజయలక్ష్మి, కుసుమలత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 14 వ వార్డు కౌన్సిలర్ ఉదయ జ్యోతికి సన్మానం

1-3-2026 జన సంఘర్షణ పద్ధతి కొత్తగూడెం జిల్లా



అశ్వారావుపేట మున్సిపాలిటీ 14 వ వార్డు కౌన్సిలర్ ఉదయ జ్యోతికి పలువురు సన్మానించి అభినందించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని గాండ్లగూడెం గ్రామంలో ఓ ప్రవైట్ కార్యక్రమానికి హాజరు అయిన ఉదయజ్యోతిని గ్రామానికి చెందిన బీ.ఆర్.ఎస్ యువనాయకుడు కనుసోతు నవీన్ ఇంటికి ఆహ్వానించడంతో అక్కడికి చేరుకున్న కౌన్సిలర్ ఉదయ జ్యోతిని గ్రామస్థులు బంధువులు సాధరంగా ఆహ్వానించారు. అనంతరం బీ.ఆర్.ఎస్ యువ నాయకుడు కనుసోతు నవీన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి అభినందించారు. కౌన్సిలర్ దంపతులకు జ్ఞాపిక బహుకరిస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాండ్లగూడెం, అనంతారం, గుమ్మడవెల్లి, ఆసుపాక గ్రామాల బీ.ఆర్.ఎస్ నాయకులు శ్రీను, అమీర్, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, కిషోర్, సోమ్లా, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

నిజామాబాద్ జిల్లా . పోతంగల్ . మార్చ్ 1 ( జనసంఘర్షణ )



పోతంగల్, మండల్ నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని తిరుమలపూర్ గ్రామంలో ఆదివారం స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అఖిల్, డాక్టర్ ఇర్ఫాన్ రోగులను పరిశీలించి ఉచిత వైద్య సేవలు అందించారు. అవసరమైన ఔషధాలను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. శిబిరం విజయవంతం కావడానికి హాస్పిటల్ సబ్ స్టాఫ్‌తో పాటు వడ్ల సురేష్ హాస్పిటల్ సిబ్బంది సహకారం అందించారు.ఉచిత సేవలందించిన వైద్యులను సర్పంచ్ బోయి సైదవ్వ, ఉప సర్పంచ్ బెలిగే సంజు కుమార్, వార్డ్ సభ్యులు కాశయ్య, లక్ష్మి, కూనపల్లి నాగేశ్వర్ పటేల్, శివరాజ్ పటేల్ శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, జీపీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



## కామోల్‌లో మహా పోచమ్మ తల్లి ఘనంగా 3వ వార్షికోత్సవం

భైంసా, మార్చ్1 (జన సంఘర్షణ)




భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో మహా పోచమ్మ తల్లి 3వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన తల్లికి చల్లని అంబళ్ళు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన యాత్రలో పాల్గొని భక్తులతో కలిసి ఊరేగింపుగా కార్యక్రమాన్ని కొనసాగించారు. స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది ఉత్సవం ఘనంగా కొనసాగిందని తెలిపారు.

## అక్రమ ఇసుక తరలింపు ట్రాక్టర్ల అతివేగం కారుడ్రైవర్ కు తీవ్ర గాయాలు...

◆ ఇసుక ట్రాక్టర్ అతివేగం కారణముంటున్న స్థానిక ప్రజలు...

పోతంగల్. మార్చి 1 (జనసంఘర్షణ )






అతివేగంగా దూసుకొచ్చిన ఇసుక ట్రాక్టర్ కారణంగా కారు ప్రమాదానికి గురైన ఘటన కోటగిరి-పోతంగల్ రహదారిపై పోతంగల్ చెక్‌పోస్ట్ దర్గా సమీపంలో శని వారం చోటు చేసుకుంది. పోతంగల్ వైపు నుంచి వేగంగా వస్తున్న ఇసుక ట్రాక్టర్, కోటగిరి నుంచి పోతంగల్‌కు వెళున్న కారును ఎదురెదురుగా ఢీకొని కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని తప్పించేందుకు కారు డ్రైవర్ ప్రయత్నించగా ట్రాక్టర్ వెనుక భాగంలోని బాడీ కారును బలంగా ఢీకొట్టింది. కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో కారులో ప్రయాణిస్తున్న వారు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. అయితే కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే బయటకు తీసి చికిత్స కోసం తరలించారు. ఇసుక ట్రాక్టర్ల అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని గ్రామస్తులు ఆరోపించారు. అయితే, కార్ డ్రైవర్, ఇసుక ట్రాక్టర్ అతివేగంతో రావడంతోనే ఈ ఘటన జరిగిందని ఉంటుందని భావిస్తున్నారు. ప్రభుత్వ పనుల కోసం ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చే ముందు ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్, కమర్షియల్ ట్రాక్టర్ అగ్రికల్చర్ ట్రాక్టర్‌ల అన్ని అనుమతులు, ట్రాలీ అటాచ్మెంట్ వివరాలు పూర్తిగా పరిశీలించిన తర్వాతే వే బిల్లులు జారీ చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ట్రాక్టర్ల వేగ నియంత్రణపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి ప్రమాదాల నుండి కుటుంబాలు రక్షించబడతాయని గ్రామస్తులు ఈ ఘటనపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరులో అమరవీరులకు జోహార్లు

◆ సింగరేణిలో ఎమ్మార్పీఎస్ గద్దె వద్ద నివాళులు

ఖమ్మం. సింగరేణి ప్రతినిధి (జన సంఘర్షణ)



కారేపల్లి : ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు సింగరేణి మండల కేంద్రంలోని సినిమా సెంటర్ ఎమ్మార్పీఎస్ గద్దె వద్ద ఆదివారం ఘనంగా జోహార్లు అర్పించారు. కార్యక్రమాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు ఆదెర్ల రామారావు, కుల పెద్ద ఆదెర్ల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు హాజరై అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు వృథా కావొద్దని, వారి ఆశయ సాధనకు అందరూ కట్టుబడాలని పిలుపునిచ్చారు. ఎస్సీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా వర్గీకరణ అవసరమని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగేంద్రబాబు మాట్లాడుతూ అమరవీరుల త్యాగం ఎప్పటికీ గుర్తుండాలని, ఎస్సీ వర్గీకరణ అమలుతో మాదిగల జీవితాల్లో మార్పు వస్తుందని అభిప్రాయపడ్డారు. పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను స్మరించుకోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద ఆదెర్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రామారావు, జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు, ఆదెర్ల ఉపేందర్, గజ్జల శ్రీను, అంజయ్య, ప్రసాద్, సాంబ, మహిళా నాయకురాలు అరుణ, గురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి, నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాలు పెంచాలి

◆ ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్ డిమాండ్

జనసంఘర్షణ డెస్క్ మార్చ్ 1 .

ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి, నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాలు పెంచాలని, వారి ఇద్దరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టీయుసీఐ) రాష్ట్ర కమిటీగా మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో , సమగ్ర శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌కి శనివారం వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్ పద్మ, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ ఈసారి ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో కేజీబీవీలకు నిధుల కేటాయింపు పెంచి, నాన్ టీచింగ్ సిబ్బందికి 24 వేల నుండి 32వేలు, వర్కర్లకు నెలకు 19వేలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలపై వివక్షతను రూపుమాపడమే తమ లక్ష్యం అంటూ, సాధికారత కావాలని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేజీబీవీల్లో పనిచేస్తున్న మహిళలపై తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నాయన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు ఇతర శాఖల రెసిడెన్షియల్ సిబ్బంది కంటే, ఆంధ్రప్రదేశ్ కేజీబీవీ సిబ్బంది కంటే కూడా అతి తక్కువ వేతనాలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నదన్నారు. వీరి వేతనాల పెంపు కోసం విద్యాశాఖ ఉన్నతాధికారులకు, ప్రజా భవన్ లో అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు, చివరకు ముఖ్యమంత్రి కి విన్నవించినా వేతనాలు పెంచకపోవడం,సమస్యలు పరిష్కరించక పోవడం అన్యాయమన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లకు వెంటనే వేతనాలు పెంచి, అమలు చేయాలన్నారు. వర్కర్లు పనిభారంతో అవస్థలకు గురై, అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యంగా కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. రిటైర్ర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ,5లక్షలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వీక్లీ ఆఫ్, డ్యూటీచార్ట్ అమలు చేసి, పనిభారం తగ్గించాలన్నారు. హెచ్ఎంఎస్ విధానం అమలునుండి అకౌంటెంట్లను తప్పించాలని లేదా కేర్ టేకర్ లను నియమించాలన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ఇన్స్ స్ట్రక్టర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు. వర్కర్లకు నైట్ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. కొత్తగా నియమింపబడి, సంవత్సర కాలంగా వేతనాలు రానివారి



బకాయిలను వెంటనే విడుదల చేయాలి. మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి కేజీబీవీ సిబ్బందికిస్తున్న పద్ధతిలోనే వేతనాలు పెంచి, ఇవ్వాలన్నారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్ టీచింగ్, వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. వీరి సర్వీస్ కాలానికి ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజి మార్కులు ఇవ్వాలని, చాలా ఏళు ళ్లగా అపరిస్కృతంగా ఉన్న వీరి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. అరుణ్ కుమార్ అరుణ, రాష్ట్ర నాయకులు హేమలత, లక్ష్మీ, సుమలత, సునీత, అలివేలు, లక్ష్మి, వీరమని, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## 46 కోట్ల 89 లక్షల 60 వేల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే



భైంసా, మార్చ్ 1 (జన సంఘర్షణ)

ఇక గ్రామాల్లో నూతనంగా గ్రామ పంచాయతీ భవనాలు, మహిళ సమైక్య భవనాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడ నిర్మాణాలకు నిధులను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తన కోటా లో 46 కోట్ల 84 లక్షల 60 వేల రూపాయలనిధులను మంజూరు చేయించారు. గతంలో మంజూరు అయినవి కాకుండా ఒకే సారి పెద్ద మొత్తం లో నిధులను తెచ్చారు. దీనికి సంబందించిన ప్రొసీడింగ్ కాపీ లను సర్పంచ్ లకు, నాయకులకు అందించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు పెద్ద మొత్తం లో నిధులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామానికి పెద్ద మొత్తం లో నిధులు మంజూరైనందుకు ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుంది..

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



బాన్స్ వాడ..మార్చ్ 1. (జన సంఘర్షణ )

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసం వద్ద బాన్సువాడ పట్టణం, బాన్సువాడ గ్రామీణ మండలం, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల కళ్యాణలక్ష్మి, షాది ముభారక్ లబ్ధిదారులు 178 మందికి రూ 1,78,20,648/- ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. పాల్గొన్న బాన్సువాడ పట్టణ, బాన్సువాడ గ్రామీణ మండల, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు. మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు....బాన్సువాడ గ్రామీణ మండలం 54 మంది లబ్ధిదారులకు రూ 54,06,264/-, బాన్సువాడ పట్టణం 30 మంది లబ్ధిదారులకు రూ 30,03,480, నసురుల్లబాద్ మండలం 74 మంది లబ్ధిదారులకు రూ 74,08,584/-, బీర్కూర్ మండలం 20 లబ్ధిదారులకు రూ 20,02,320/ పంపిణీ చేశారు.

# కన్నుల పండుగ చక్రస్నానం


◆ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ధర్మకర్తలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, శంబిరెడ్డి దంపతులు

◆ గోవిందా: గోవిందా అనే నామస్మరణ మధ్య మారు మోగిన శ్రీవారి గిరులు.

◆ పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

బీర్కూర్. మార్చ్ 1 ( జనసంఘర్షణ )

బ్రహ్మోత్సవాల్లో చివరి రోజున ఆ శ్రీవారి చక్రస్నానం కన్నుల పండుగ కొనసాగింది. ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభమైన శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు, అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ప్రస్తుత పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న బీర్కూర్ తిమ్మాపూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. చివరి రోజైనా శనివారం రోజు ఆ శ్రీనివాసునికి ఎంతో ప్రియమైన రోజు శనివారం కావడం వల్ల అదే రోజు బ్రహ్మోత్సవాలు ముగింపు కార్యక్రమం జరగడం, ఆ స్వామివారికి చక్రస్థానం నిర్వహించడం ఎంతో కన్నుల పండుగ కొనసాగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు గోవిందా: గోవింద అనే నామస్మరణ మధ్య ఆ శ్రీవారి గిరిలు మారి మోగిపోయాయి. ఒకరి కారు ఇద్దరు కాదు వేలాది మంది భక్తులు ఈ చక్రస్నానం కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఆలయ ధర్మకర్తలు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు, పోచారం శంబిరెడ్డి దంపతులు, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ అప్పారావు దంపతులు, ఆలయ కమిటీ సభ్యుల నరసరాజు దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని చక్రస్నానం లో పాలుపంచుకున్నారు. లక్ష్మి గోదాదేవి సతీసమేతంగా ఆ శ్రీవారు నీ పంచామృతభిక్షేకాలతో, సుగంధ ద్రవ్యాలతో, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఘట్టం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీవారి కొండపై ఉండి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమం విజయవంతంగా కావడానికి ఎంతో కృషి చేశారు. ఒక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ బ్రహ్మోత్స వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఆ శ్రీవారికి అభిషేకాలు నిర్వహిస్తున్నప్పుడు ఆ తిరుమలలో ఏ విధంగా గరుడ పక్షి వచ్చి ఆశీర్వదిస్తుందో,, అదే విధంగా శ్రీదేవి భూదేవి సతీ సమేతంగా అభిషేకాలు కొనసాగుతుండగా ఆ కొండపై మూడుసార్లు గరుడ పక్షి తిరగడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఆ గరుడ పక్షి ఆకాశంలో కొండపై తిరుగుతుండగా భక్తులు గోవిందా, గోవిందా అంటూ పెద్ద ఎత్తున నామ స్మరణలతో శ్రీవారి కొండ మారి మోగిపోయింది. బ్రహ్మోత్సవ సందర్భంగా ఆలయ పరిసరాలన్నీ ఆధ్యాత్మిక శోభతో వెల్లి విరిసింది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున భక్తులు ఈ బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. వేద పండితులు నందకిషోర్, అభిషేక్ చక్రస్నానం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులకు, శంబిరెడ్డి దంపతులకు చక్రస్నానం చేయించారువేద పండితులు నిర్వహించారు. ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా కొనసాగిన ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడనికి తిమ్మాపూర్ గ్రామస్తులు, బీర్కూర్ గ్రామస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండ బీర్కూర్ తండా సర్పంచ్ దేవ్ సింగ్, మాజీ సర్పంచ్ తుకారం,




తిమ్మాపూర్ యువకులు ఈ బ్రహ్మోత్సవాలు పూర్తి వరకు మొదటి నుంచి చివరి వరకు ఎంతో సహకరించాలని ఈ సందర్భంగా బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శ్రీవారికి కొండపై ఐదు రోజులు పాటు జరిగిన బ్రహ్మోత్సవాలకు విజయంతో కాడానికి కారకులైన వారందరికీ ఈ సందర్భంగా పోచారం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఐదు రోజులు పాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు, నరసరాజు, మాజీ ఎంపీపీ రఘు, ప్రముఖులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
02 మార్చి 2026

# బడా కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో ఖమ్మంపాడు వాగులో నుంచి అక్రమ ఇసుక తరలింపు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో అధికార పార్టీ అండదండలతోనే అక్రమ ఇసుక దందా.
- గగ్గోలు పెడుతున్న రైతన్నలు పాటించుకొని అధికారులు.
- చోద్యం చూస్తున్న జిల్లా మైనింగ్ శాఖ





1..3.. మార్చి జన సంఘర్షణ ప్రతినిధి జిల్లా బ్యూరో ఎస్కే అన్వర్ భద్రాద్రి/అశ్వారావుపేట న్యూస్:
స్థానిక మండల పరిధిలోని ఖమ్మంపాడు వాగులో నుంచి ఏటువంటి అనుమతులు లేకుండా జెసిబి సహాయంతో ఇసుకను కోట్ల రూపాయల చెక్ డ్యామ్ నిర్మాణం కొరకు తరలిస్తున్నారు. ఆదివారం సెలవు దినంను ఆసరాగా చేసుకొని అధికార పార్టీలో ఉన్న బడాబాబుల కనుసైగల్లోనే ఈ వ్యవహారం అంతా జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొంతమంది రైతులు ఈ బడా కాంట్రాక్టర్లకు ఎంత చెప్పినా మా వాగులోని ఇసుకను తరలిస్తే నీరంతా కిందకు పోతుందని మా పంటలు ఎలా పండుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పంట ఎండిపోతుంటే ప్రాణం పోతుందని నారాయణపురం, అశ్వారావుపేట మండలంలో ఉన్న కాంట్రాక్టర్లకు చెప్పిన మా గోడు వినిపించుకోవడంలేదని, అంత అధికార పార్టీ అండదండలతో అన్నదాతలను ఆగం చేస్తున్నారని, ఖమ్మంపాడు లో ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారాన్ని చరవాణి ద్వారా పోలీసులకు సమాచారం అందించిన ఫలితం లేకపోవడం కొసమెరుపుగా అనిపిస్తుంది. అధికార పార్టీ నాయకులు రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగాన్ని మేనేజ్ చేస్తున్నారని ప్రతిపక్ష నాయకుల వాదన. కొన్ని వందలసార్లు రెవెన్యూ లో పనిచేస్తున్న ఆర్ ఐ ఓ మేడం కి సమాచారం ఇచ్చిన పట్టించుకోకుండా ఉండటం రహస్య ఒప్పందం ఏమైనా జరిగిందా అన్నట్లు కొందరూ వినాయకపురం చుట్టుపక్క గ్రామల ప్రజల్లో ఉన్న అభిప్రాయం. మైనింగ్ శాఖకు పలుమార్లు వార్తల రూపంలో సమాచారం ఇచ్చిన, తగు చర్యలు తీసుకోకపోవడం వినాయకపురం సెంటర్ పాయింట్ గా చేసుకుని ప్రతిరోజు ఇసుక, మట్టి దందా చేస్తున్న అక్రమార్కులకు చెక్కు పెట్టకుండా అధికారులు చోద్యం చూడటం పలు అనుమానాలకు దారితీస్తుంది. వెంటనే రెవెన్యూ ,మైనింగ్,పోలీస్ శాఖ అధికారులు జోక్యం చేసుకొని అక్రమార్కులను కట్టడి చేయకపోతే, అధికార పార్టీ అండదండలతో పచ్చని పంట పొలాలు బీడు భూములుగా మారే అవకాశం ఉందని, అక్కడున్న ఆదివాసి రైతులు అంటున్నారు. వినాయకపురం లో ఉన్న ఓ లైసెన్స్ లేని మట్టి కాంట్రాక్టర్ మరియు అధికార పార్టీలో ఉన్న నాయకులే కాంట్రాక్టర్లే గా మారి ఈ తతంగం అంతా నడిపిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు,రైతులు అంటున్నారు. ఇకనైన అధికారులు జోక్యం చేసుకొని అక్రమార్కులను కట్టడి చేయకపోతే ప్రజలే తగ్గ బుద్ధి చెప్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# హైదరాబాద్ హోటళ్లలో కల్తీ నెయ్యి కలకలం!

- హైదరాబాద్‌లోని ప్యారడైజ్ హోటల్‌లో కల్తీ నెయ్యి వాడినట్లుగా రిపోర్టు
- జీహెచ్ఎంసీ సేకరించిన నమూనాలు అసురక్షితమని ల్యాబ్ రిపోర్ట్
- ల్యాబ్ రిపోర్ట్‌ను సవాలు చేసిన నెయ్యి తయారీ సంస్థ
- మరోసారి పరీక్షల కోసం నమూనాలను మైసూర్ పంపిన అధికారులు

హైదరాబాద్ సిటీ. మార్చ్ 1. (జన సంఘర్షణ )
హైదరాబాద్ నగరంలోని ఆహార ప్రియులకు షాక్ తగిలేలా, ప్రముఖ ప్యారడైజ్ హోటల్‌లో కల్తీ నెయ్యి వాడుతున్నట్లు వార్తలు కలకలం రేపుతున్నాయి. గత నెల రోజుల వ్యవధిలో నగరంలో కల్తీ నెయ్యికి సంబంధించి ఇది మూడో ఘటన కావడం గమనార్హం. మార్కెట్ లో నెయ్యికి ఉన్న డిమాండ్ నేపథ్యంలో కొన్ని సంస్థలు రసాయనాలు, కూర నూనెలతో కల్తీ నెయ్యి తయారు చేస్తున్నాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో సాధారణ తనిఖీల్లో భాగంగా జీహెచ్ఎంసీ అధికారులు ఖైరతాబాద్ జోన్‌లోని ఐమాక్స్ వద్ద ఉన్న ప్యారడైజ్ హోటల్‌లో, మరో రెండు చోట్ల తనిఖీలు నిర్వహించారు. హోటల్‌లో వాడుతున్న 'సుధీర్ ఇండస్ట్రీస్' బ్రాండ్‌కు చెందిన నెయ్యి నమూనాలను సేకరించి, నాచారంలోని రాష్ట్ర ఆహార భద్రత ప్రయోగశాలకు పంపించారు. అక్కడ జరిపిన పరీక్షల్లో ఆ నెయ్యి తినడానికి సురక్షితం కాదని (అన్‌సేఫ్) తేలినట్లు సమాచారం. అయితే, ప్రభుత్వ ల్యాబ్ ఇచ్చిన రిపోర్టును నెయ్యి తయారీ సంస్థ సవాలు చేసింది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు తదుపరి చర్యలకు ఉపక్రమించారు. ఆ నమూనాలను మరోసారి పరీక్షించేందుకు మైసూర్‌లోని కేంద్ర ప్రభుత్వ ప్రయోగశాలకు పంపినట్లు తెలిసింది. మైసూర్ ల్యాబ్ నివేదికలో కూడా నెయ్యి కల్తీ అని,




ప్రమాదకరమని తేలితే తయారీ సంస్థపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని జీహెచ్ఎంసీ అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం మైసూర్ నుంచి రాబోయే తుది నివేదిక కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.

# పేదలకు ఇచ్చిన ఇండ్ల అమ్మకాల వ్యాపారం....

- ఇందిరమ్మ ఇండ్లకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతుంటే....



నాగిరెడ్డిపేట: మార్చ్ 01 (జనసంఘర్షణ)
ఇండ్లు లేని నిరుపేదలకు, వెట్టి చాకిరి కార్మికులకు వ్యక్తిగతంగా కాకుండా నలభై ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు, వెట్టి చాకిరి కార్మికుల అందరికీ ఒకే స్థలంలో ఇండ్లను నిర్మించి ఇచ్చింది. నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నిరుపేదలైన ఎస్సీలకు మండల పరిషత్ కార్యాలయం వెనుక ప్రాంతంలో ఓ కాలనీ నిర్మించింది. మండలంలోని ఆయా గ్రామాలలో వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులను గుర్తించి వారికి ప్రత్యేకంగా మండల కేంద్రం పెట్రోల్ పంపు ప్రాంతంలో లేబర్ కాలనీ నిర్మించింది. ప్రస్తుతం ప్రభుత్వం ఇండ్లు లేని వారికి ఇంద్రమైండ్లు మంజూరు చేస్తూ ఖాళీ స్థలాలు ఉన్నవారు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్నారు. కానీ అప్పటి నలభై ఏళ్ల క్రితం ప్రభుత్వం ప్రభుత్వమే ఎంతమంది ఇండ్లు లేని పేదవారు ఉన్నారు లిస్టు తయారుచేసి, ఎంతమంది వెట్టి చాకిరి కార్మికులు ఉన్నారు వారిని గుర్తించి, ప్రత్యేకంగా ఏకంగా వారికోసం ఇండ్లు నిర్మించడానికి కొన్ని ఎకరాల స్థలాన్ని కేటాయించి ఆ స్థలంలో ఇండ్లు నిర్మించి ఇచ్చింది. నాగిరెడ్డిపేట మండల కేంద్రం లో నే కాక భూముల ధరలు ఆకాశాన్ని కంటుతుండగా 100 గ స్థలం లక్షల రూపాయలు పలుకుతుండగా కొంతమంది మధ్యవర్తులు పేదలకు ఆనాడు నిర్మించి ఇచ్చిన ఇండ్లపై కన్నేసి ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు కదా, తక్కువ ధరలకు స్థలాలు దొరుకుతాయని పొన్నాగంతో కాలనీల వెంటబడి ప్రభుత్వం ఇండ్లు లేని వారికి ఇండ్లు కట్టించి కాలనీలు ఏర్పాటు చేసిన ఆస్త్ర కాలనీలలో కొంతమంది పేదవారి కి నచ్చుజెప్పి దళారులు స్థలాల అమ్మకాల దందా నడిపిస్తున్నారు. వెట్టి చాకిరి కాలనీలో ( బాండెడ్ కాలనీ) నివసించిన వారు అందరూ పేదవారే కాలనీ నిర్మించి ఇండ్లు ఇచ్చిన కొన్ని ఏళ్లకు వారు చనిపోగా, మందికి వారసులు లేకపోగా ఇష్టానుసారంగా కొంతమంది ఇది నా ఇల్లు అంటూ ఎవరికి వారే ఆ ఇండ్లను అమ్మకాలకు పెట్టి అమ్మేశారు, ఆ కాలనీలో ప్రస్తుతం హైవే రోడ్డు కావడంతో రోడ్డు ప్రక్కన స్థలాలకు మరింత డిమాండ్ పెరగడంతో పేదవారి పేదరికం ని అదునుగా చూసుకొని వారికి ఎంతో కొంత ఇచ్చి ఇండ్లు కొన్నట్టు తమ సొంత ఇండ్లు గా మార్చుకొని లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారు. కాలానికి పక్కన చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ అసైన్మెంట్ భూములను కూడా కబ్జాలు చేసి నా ప్లాట్ఫాంటూ అమ్మకాలు చేస్తున్నారు. కొంతమంది బాండెడ్ కాలనీ వాసుల కూలిపోయిన ఇండ్ల స్థలాలలో భవంతులు కడుతున్నారు. వెట్టి చాకిరి కార్మికుల కు ఇచ్చిన ఆ ఇండ్లు ఇప్పుడు బవంతులు నిర్మిస్తున్న వారికి ఏ విధంగా వచ్చాయో పరిశీలిస్తే బాగోతం బయటపడుతుంది. **ఎస్సీ కాలనీలో కూడా....** మండల కేంద్రంలో తహసిల్దార్, మండల పరిషత్ ఇతర కార్యాలయాల సముదాయాల వెనకాల ఉన్న ఎస్సీ కాలనీలో కూడా 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కాలనీలో ఇల్లు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. వర్షాకాలంలో ఏవైనా చిన్న ఇబ్బందులు వస్తే పైన టాపర్ కప్పుకొని కొంతమంది పేదలు అందులోనే నివసిస్తున్నారు. 40 ఏళ్ల క్రితం ఇంట్లో లేని ఎస్సీలకు సుమారు 42 నిర్మించి ఓ కాలనీని ఏర్పాటు చేసి అన్ని వసతులు అప్పటి ప్రభుత్వం కల్పించింది. ప్రభుత్వం ఇచ్చిన వినలే కదా అద్వసగువ దక్కుతాయని దళారీలు ఈ కాలంలో పై పడ్డారు. ఈ కాలనీలో కొంతమంది పేదవారు, వారు పడుతున్న ఇబ్బందులు, వ్యాధిగ్రస్తులను గమనించి వారి బలహీనతలను ఆసరాగా చేసుకుని కాలనీలోని ఒక్కో ఇంటికి ఇచ్చిన 225 గజాల స్థలంలో నిర్మించిన ఇల్లు తో పాటు, లేదా ఇల్లు కాకుండా వెనుక ముందు ఉన్న స్థలాలను అమ్మకాలకు పెడుతున్నారు.

**ఇప్పటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఈ కాల నీలను ఉపయోగించు కుంటే...** ప్రస్తుతం ప్రభుత్వం ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ స్థలాలు లేని వారికి స్థలాలు సేకరించడంలో ప్రభుత్వం నానా ఇబ్బందులు పడుతోంది. ఇలా మండల గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇండ్లను ఇండ్ల స్థలాలను అమ్ముకునే వారిని ఆపి ప్రస్తుతం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటి నిర్మాణానికి స్థలాలు లేకపోగా కొన్ని ఇండ్లు నిర్మాణాలు ఆగిపోయాయి. ఇటువంటి కాలనీ లలో అమ్మకాలు చేస్తున్న స్థలాలను రెవెన్యూ, మండల పరిషత్ శాఖల అధికారులు అమ్మకాల స్థలాలను గుర్తించి ఇప్పుడు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాలు లేని వారికి కేటాయిస్తే ఇటు లబ్ధిదారులు అడ్డు ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్న అభిప్రాయాలు వెలువడుతున్నాయి. తమ దృష్టికి వస్తే స్వాధీనం చేసుకుంటాం.... ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు గాని స్థలాలు గాని అమ్మకాలు జరిపితే తమ దృష్టికి వస్తే ఆ స్థలాలను స్వాధీనం చేసుకుంటామని స్థానిక ఇన్ తాసిల్దార్ రాజేశ్వర్ అన్నారు.

# నరక ప్రాయంగా మారిన మహబూబాబాద్-ఇల్లెందు ప్రధాన రహదారి

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి. ( జన సంఘర్షణ)





మహబూబాబాద్ నుంచి ఇల్లెందు వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రస్తుతం నరకప్రాయంగా మారింది. భారీ గుంతలు, ఎక్కడికక్కడ పగుళ్లు, వర్షం పడితే నీటితో నిండిపోయే గుంతలు. ఇవన్నీ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ప్రజల సమస్యలు: ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. బస్సులు, ఆటోలు నెమ్మదిగా నడవడం వల్ల ట్రాఫిక్ సమస్య. అత్యవసర సేవలకు ఆటంకం. వాహనాల మరమ్మత్తులకు అధిక ఖర్చులు .ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణించే ఈ రహదారి పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. స్థానిక ప్రజలు, వాహనదారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, గుంతలను పూడ్చి, రహదారిని పూర్తిగా పునరుద్ధరించాలి. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ పరిస్థితిని నిర్లక్ష్యం చేయరాదు.

# విద్యుత్ షాక్ తో పెయింటర్ మృతి

భిక్కనూర్. మార్చ్ 01 (జనసంఘర్షణ)



బిక్కనూరు: పెయింటింగ్ వేస్తూ ఓ వ్యక్తి 11 కెవి వైరు తగిలి మృతి చెందిన ఘటన జంగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అజీజ్ అనే వ్యక్తి పెయింటింగ్ పనులు నిమిత్తం జంగంపల్లి గ్రామంలోని ఓ ఇంటిపై ఉన్న హవారీ గోడ పెయింటింగ్ చేస్తూ ఉండగా, షాకు తగిలి అక్కడికక్కడే మృతి చెందిన విషయం గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని డెడ్ బాడీని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# రిక్రియేషన్ క్లబ్ గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే

పలమనేరు, మార్చ్ 01 (జనసంఘర్షణ)



పలమనేరు రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 11 వాణిజ్య సముదాయ గదులను శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం తెలియజేశారు. అనంతరం మరమతుల చేపట్టబడిన రిక్రియేషన్ క్లబ్ ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన కంటి వైద్య శిభిరంలో ఆయన పాల్గొన్నారు. రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా క్లబ్ సభ్యులతో తనకున్న పాత జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, క్లబ్ నిర్వాహకులు ప్రభాకర్, బాలాజీ, బాబు, చెంగారెడ్డి, సోమశేఖర్ గౌడ్, బిఆర్సి కుమార్, ప్రహ్లాద, రాంచంద్ర రెడ్డి, లక్ష్మి పతి, భాస్కర్, కిషోర్, మరియు టీడీపీ నాయకులు కుట్టీ, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా,రూపేష్, కృష్ణ మూర్తి, మదన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు...

# డంపింగ్ యార్డ్ లో వేగవంతంగా వ్యర్థాల శుద్ధి

కుప్పం, మార్చ్ 01 (జనసంఘర్షణ)
డంపింగ్ యార్డ్ లో వ్యర్థాల శుద్ధి కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోందని కుప్పం మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం కుప్పం మున్సిపల్ పరిధిలోని డీకేపల్లి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డులో సాంప్రదాయ వ్యర్థాల శుద్ధి కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థాల శుద్ధి కార్యక్రమం వేగవంతంగా జరుగుతోందన్నారు. ప్రతిరోజు 1000 టన్నుల వ్యర్థాల శుద్ధి జరుగుతోందన్నారు. తడి పొడి చెత్తల పై ప్రజలు చైతన్యవంతులు అవ్వాలన్నారు. ఇంటిని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లల్లో సమకూరే చెత్తను మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలలోని ఇవ్వాలని, రోడ్లపై గాని మురుగునీటి కాలువలలో గాని వేయవద్దని ఆయన కోరారు. కుప్పం మున్సిపల్ పరిధిలోని ప్రజలు దుకాణదారులు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని వదులుకోవాలని ఆయన కోరారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక



# యుద్ధం వేళ పలు విమానాలకు ఆటంకం

### శంషాబాద్ నుంచి పలు రూట్లలో విమానాలు రద్దు

**హైదరాబాద్, ఫిబ్రవరి28 :** ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన పలు విమానాలు రద్దయ్యాయి. ఇప్పటికే 10 విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు నిరాశగా వెనుదిరిగారు. దేశంలో ఉన్న పలు ఎయిర్ పోర్ట్‌ల నుంచి ఇరాన్ ఇజ్రాయిల్ వెళ్ళే విమానాలు రద్దు కావడం గమనార్హం. ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయిల్‌లో అన్ని ఎయిర్ పోర్ట్‌లు మూసివేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆర్మీ దాడులు చేస్తుండగా.. ఖతార్, బెహ్రాయిన్, కువైట్, యూఏఈలో ఉన్న అమెరికా ఫోర్సెస్‌పై ఇరాన్ మిస్సైల్స్‌తో విరుచుకుపడుతున్న పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఖతార్, కువైట్, యూఏఈ దేశాలు ఎయిర్ స్పేస్ ను క్లోజ్ చేశాయి. ఖతార్ రాజధాని నగరం దోహాలో పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది. ఖతార్ డిఫెన్స్ మినిస్ట్రీ ఈ మిస్సైల్ అటాక్?ను ధృవీకరించింది. దోహా నగరాన్ని ఇరాన్ మిస్సైల్స్ టా÷-గ్గ÷ట్ చేసినట్లు తెలిసింది. ఇజ్రాయెల్ కూడాఎయిర్ స్పేస్‌ను క్లోజ్ చేసింది. టెల్ అవీవ్ ఎయిర్ పోర్ట్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. మార్చి 7 వరకు ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, లెబనాన్‌లోని బీరుట్, ఒమన్‌లకు విమానాలను నిలిపివేస్తున్నట్లు జర్మనీకి చెందిన విమానయాన సంస్థ లుఫ్తాన్సా తెలిపింది. శనివారం, ఆదివారం దుబాయ్‌కు బయలుదేరే విమానాలను కూడా ఈ ఎయిర్ లైన్ కంపెనీ నిలిపివేసింది. హంగేరీకి చెందిన తక్కువ ధర క్యారియర్ విజ్ ఎయిర్ సంస్థ.. మార్చి 7 వరకు ఇజ్రాయెల్, దుబాయ్, అబుదాబి, ఒమన్?లకు బయలుదేరే అన్ని విమానాలను తక్షణమే నిలిపివేసింది. ఇరాన్‌లో దాడుల తర్వాత డచ్ క్యారియర్ ఐఒఓ ఆమ్స్టర్డామ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్లే విమానాన్ని రద్దు చేసింది. ఢిల్లీ నుంచి -టెల్ అవీవ్ వెళ్లాల్సిన విమానాన్ని ఎయిర్ ఇండియా దారి మళ్లించింది. ఇజ్రాయెల్ గగనతలం మూసివేయడంతో ఎయిర్ ఇండియా ఢిల్లీ-టెల్ అవీవ్ విమానాన్ని (ఎఐ139) ముంబైకి మళ్లించడం గమనార్హం.

# మరోమారు యుద్ధమేఘాలు

### ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణి దాడులు

### ప్రతిదాడులకు దిగిన ఇరాన్

**టెలిఅవీవ్, ఫిబ్రవరి28 :** మరోమారు యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణ దాడులకు దిగింది. అణు ఒప్పందంపై అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు పాల్పడింది. టెహ్రాన్ అంతటా పేలుళ్లు వినిపించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగ వ్యాపించింది. అమెరికా సాయంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిని తామే చేశామని టెల్అవీవ్ ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచివున్న ముప్పును తప్పించేందుకు ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ క్రమంలో టెల్అవీవ్ సైన్యం తమ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. వైమానిక దాడులు జరిగే అవకాశం ఉన్నందున దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించింది. టెల్అవీవ్‌తో సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. స్కూళ్లు, కార్యాలయాలను మూసివేయాలని ఆదేశించింది. ఈ దాడుల్లో అమెరికా హస్తం కూడా ఉన్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా దాడుల నేపథ్యంలో పౌర విమానాలకు ఇజ్రాయెల్ తన గగనతలాన్ని మూసివేసింది. స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అటు ఇరాన్, ఇరాక్‌లు కూడా గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోయాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేపట్టింది. ఇరాన్ వైపు నుంచి క్షిపణులు దూసుకెళ్లాయి. ఈ మేరకు ఆ దేశ మిలిటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్-అమెరికా కలిపి కొన్నిగంటల క్రితం ఇరాన్‌పై దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌వైపు నుంచి స్పందన వచ్చింది.

# వికారాబాద్‌లో విషాద ఘటన

### ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్

వికారాబాద్, వికారాబాద్‌లో విషాదం నెలకొంది. పట్టణంలోని గంగారాం సాయి బాబా కాలనీలో మహిళా కానిస్టేబుల్ బలిజ దివ్య ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సాయిబాబా కాలనీకి చెందిన బసవరాజ్ హోంగార్డుగా పనిచేసి ఆరేళ్ల క్రితం మరణించాడు. అతని మూడో కుమార్తె బలిజ దివ్య 2020వ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. గత ఐదేళ్లుగా వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే శనివారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బలిజ దివ్య మృతదేహం వద్ద ఒక సూసైడ్ లెటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ప్రియమైన అమ్మ, నా కుటుంబసభ్యులు నేను ఇటువంటి నిర్ణయం తీసుకున్నందుకు నన్ను క్షమించండి. నా చావుకు ఎవరు కారణం కాదు. మెంటల్ స్ట్రెస్ తట్టుకోలేక ఈ రాంగ్ స్టెప్ తీసుకుంటున్నా. అమ్మా.. నీకు నేను భారం కాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నా. నాన్న ఉంటే బాగుండే అమ్మ. నాన్న లేనందుకే నీకు ఇన్ని కష్టాలు. నన్ను క్షమించు అమ్మా' అని అందులో రాసి ఉంది. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బలిజ దివ్య ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నిజామాబాద్‌లో కర్కశ కొడుకు దుర్మార్గపు చర్య

## తల్లిపై దారుణంగా దాడి...బతికుండగానే మంటల్లోకి నెట్టి

**నిజాబాద్, ఫిబ్రవరి28 :** నిజామాబాద్ జిల్లాలోని కోటగిరిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వృద్ధురాలైన తన కన్నతల్లిని మద్యానికి బానిసైన ఓ కొడుకు సజీవ దహనం చేశాడు. కోటగిరికి చెందిన భూమవ్వ కొడుకు మద్యానికి బానిసై రోజూ డబ్బుల కోసం తల్లిని వేధించేవాడు. ఈ క్రమంలో శనివారం కూడా డబ్బుల కోసం భూమవ్వతో గొడవపడ్డాడు. ఆమె తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో దాడి చేసి చంపాడు. తల్లిపై ఇంట్లోని పాత దుస్తులు వేసి నిప్పంటించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కక్షసాధింపు

### పోలీస్ కేసులతో కుట్రపూరిత చర్యలు: హరీష్ రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి28 :** మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వరుసగా అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను రాజకీయంగా ఎదుర్కోలేక.. పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల సమయం నుంచి మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ నాయకులు కక్షకట్టారని, ఇప్పటికే ఆయనపై నాలుగు తప్పుడు కేసులు పెట్టారని ఆ కేసుల్లో ఆయనకు హైకోర్టు స్టే ఇచ్చినా ఎలాగైనా జైలుకు పంపాలన్న దురుద్దేశంతో వెంటనే మరో కొత్త అక్రమ కేసు పెట్టి పోలీసులు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని హరీశ్‌రావు అన్నారు. అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరు మారాలని మల్లికార్జున్ గౌడ్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# ఇరాన్‌పై యుద్ధంతో క్రూడ్ ఆయిల్‌కు కొరత

### భారీగా ధరలు పెరిగే అవకాశం ఉందని వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి28 :** ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముదురుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సెగలు రేగుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా పరుగులు తీయడం ప్రారంభించాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లోనే బ్రెంట్ క్రూడ్ ధర 2? మేర పెరిగి, బ్యారెల్‌కు 72.48 డాలర్ల వద్ద స్థిరపడింది. యుద్ధం గనుక మరిన్ని రోజులు కొనసాగితే.. ఈ ధర బ్యారెల్‌కు 80 డాలర్ల మార్కును దాటుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దిగుమతులపై ఆధారపడిన భారతదేశంలోని సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టేలా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు కారణం కానుంది. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ఇరాన్ ఉత్తరాన.. ఒమన్, యూఏఈ, దక్షిణాన ఉన్న ఈ సన్నని సముద్ర మార్గం ప్రపంచ చమురు సరఫరాకు గుండెకాయ లాంటిది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే క్రూడ్,

ఒఔఉలో దాదాపు 20 నుంచి 30 శాతం ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఒకవేళ ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఇరాన్ ఈ జలసంధిని దిగ్బంధిస్తే.. ప్రపంచ ఇంధన మార్కెట్ కుప్పకూలే ప్రమాదం ఉంది. రోజుకు దాదాపు 2 కోట్ల బ్యారెళ్ల చమురు ఈ మార్గం ద్వారానే సరఫరా అవుతుండటంతో.. సప్లై చైన్ తెగిపోయి పెట్రో ధరలు ఆకాశాన్ని తాకడం ఖాయం. భారత్ విషయానికి వస్తే.. మన దేశానికి అవసరమైన క్రూడ్ లో దాదాపు 60-70 శాతం పశ్చిమ ఆసియా దేశాల నుండే వస్తోంది. ప్రస్తుతం భారత్ ఇరాన్ నుంచి నేరుగా చమురు దిగుమతి చేసుకోకపోయినప్పటికీ.. సౌదీ అరేబియా నుంచి 13-17?, ఇరాక్ నుంచి 24?, యూఏఈ వంటి దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ దేశాలన్నీ చమురు రవాణాకు హోర్ముజ్ జలసంధినే వాడుతుంటాయి. ఈ నేపథ్యంలో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంటే.. రవాణా ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరిగి దేశీయంగా పెట్రోల్, డీజిల్ లీటరు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు, ఇంధన ధరల పెంపు నిత్యావసర వస్తువుల రేట్లను భారీగా పెంచేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# యాదగిరీశుడి సేవలో త్రిపుర గవర్నర్

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి28 :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రాసేనా రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం కుటుంబసమేతంగా యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన.. వీవీఐపీ అతిథి గృహం నుంచి ప్రధానాలయంలోకి వెళ్లారు. ఆలయ ముఖ మండపం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలోకి తీసుకెళ్లి స్వయంభు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వారికి ప్రధానార్చక బృందం వేద ఆశీర్వచనం చేయగా.. ఏవో భవానీ స్వామి వారిప్రసాదాన్ని అందజేశారు.

# మున్సిపల్ ఎన్నికల కేసు

### మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్ అరెస్ట్

**మెదక్, ఫిబ్రవరి28** మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మున్సిపల్ ఎన్నికల మసయంలో కాంగ్రెస్ నాయకులతో పాటు ఎమ్మెల్యేపై దాడి చేసి, హత్యకు యత్నించారని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే 13 మంది బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి సంగారెడ్డి జైలులో ఉంచగా.. తాజాగా మల్లికార్జున గౌడ్‌ను అరెస్టు చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మెదక్ పట్టణంలోని మల్లికార్జున గౌడ్ నివాసానికి శనివారం తెల్లవారుజామున భారీగా పోలీసులు మోహరించారు. ఇంట్లోకి వెళ్లి ఆయన్ను అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున మల్లికార్జున గౌడ్ నివాసానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ అరెస్టులు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో మల్లికార్జున రెడ్డిని అరెస్టు చేసి మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

### గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు

### హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి28 :** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం - గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్- ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన సాయిప్రసాద్

### పలువురు ఉద్యోగులు అభినందనలు

**అమరావతి, ఫిబ్రవరి28** ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లోని పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది.. కొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ అధికారి సాయి ప్రసాద్ ఉమ్మడి ఏపీలోనే కాకుండా విభజిత ఎపి రాష్ట్రంలోనూ కీలక పదవులు నిర్వహించారు. జి.సాయి ప్రసాద్ స్వస్థలం.. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని మట్టిగుంట గ్రామం. రాష్ట్రంలో వివిధ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన ఆయన.. 2024 జూన్ నుంచి జలవనరల శాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలను కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019 నుంచి 2014 మధ్య కాలంలో ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏగా వ్యవహరించారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబర్ 29న ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.

# పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

### సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం

### ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి..

### సిఎం ఆదేశాలతో ఘటనా స్థలికి అనిత

**విజయనగరం, ఫిబ్రవరి28 :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై ఆరా తసిన సిఎం అధికారులతో మాట్లాడారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటన గురించి అధికారులు తెలియజేశారు. దీంతో విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రమాదం జరిగిన సూర్య ఫైర్ వర్క్స్‌లో 20 మంది వరకు పని చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. బాణసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ఘటనాస్థలానికి వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనూ స్పందించారు సీఎం. బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించామని చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పేలుడు ఘటనలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని చంద్రబాబు తెలిపారు. బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కార్మికుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సీఎం పర్యటన సందర్భంగా అక్కడ ఉన్న ఆమె.. హుటాహుటీన సంఘటన స్థలికి బయల్దేరి వెళ్లారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం. మృతులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం

ఆదుకుంటుంది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం అని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పేలుడు ఘటనపై ఇంఛార్జి మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఘటనాస్థలికి వైద్యులను పంపించి తక్షణ వైద్యసాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# కూటమి సర్కార్ రాకతో పరిశ్రమల వెల్లువ

### బ్లూజెట్ హెల్త్ కేర్‌కు లోకేశ్ శంకుస్థాపన

**అనకాపల్లి, ఫిబ్రవరి28 :** రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో 'బ్లూ జెట్ హెల్త్ కేర్' ఔషధ తయారీ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. మంత్రి నారా లోకేశ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు శ్రీకారం జరిగిందని తెలిపారు. ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో బ్లూజెట్ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు లోకేశ్. ఈ పరిశ్రమకు ప్రభుత్వం 102.48 ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. మూడు దశల్లో అత్యంత వేగంగా ఫార్మా కంపెనీని నిర్మించనున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. రూ. 2,300 కోట్ల వ్యయంతో ఔషధ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 102.48 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరుగనుంది. మూడు దశల్లో అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 1,750 మందికి బ్లూ జెట్ పరిశ్రమ ఉద్యోగాలను కల్పించనుంది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
02మార్చి 2026

## పేలుడు ఘటన తరవాత యజమాని పరార్

**దేవాదాయశాఖలో ప్రతి సోమవారం ధర్మవాణి**

**అంతర్గత సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ**

**హైదరాబాద్, ఫిబ్రవరి28** : ఎండోమెంట్స్ కమిషనర్ శ్రీ హనుమంతరావు ఆదేశాల మేరకు తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖలోని సమస్యల పరిష్కారార్థం ప్రత్యేక కార్యక్రమమైన 'ధర్మవాణి' కి శ్రీకారం చుట్టారు. శాఖలోని ఎవరైనా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి డైరెక్టర్ కార్యాలయంలో. ఉద్యోగులు, అర్చకులు లేదా ఇతరులు ఎవరైనా సరే డైరెక్టర్ గారిని కలవవచ్చని తెలిపారు. ఈ 'ధర్మవాణి' కార్యక్రమంలొ ధర్మబద్ధమైన సమస్యలను తక్షణమే లేదా గరిష్టంగా వారం రోజులలో పరిష్కరిస్తామని తెలిపారు. శాఖ ప్రధాన కార్యాలయం, డీసీ, ఏసీ, ఈఓ కార్యాలయాల్లో చేయాల్సి ఉండి చేయని పనులు లేదా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. దరఖాస్తు పరిష్కారమైన తర్వాత సంబంధిత వ్యక్తులకు కార్యాలయం నుండి సమాచారం అందజేస్తామని డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిష్కరించలేని సమస్యల విషయంలో ఎందుకు పరిష్కరించలేక పోయామో కూడా వివరంగా తెలియజేస్తామని తెలిపారు.

## బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**మృతులు కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి28** : కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

## 27నుంచి ఒంటిమిట్ట వార్షిక బ్రహ్మోత్సవాలు

**బుక్‌లెట్‌ను విడుదల చేసిన టిటిడి ఛైర్మన్**

**పరాభవనామ పంచాంగం ఆవిష్కరణ**

**తిరుమల, ఫిబ్రవరి28** : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను ఈవో ఎం.రవిచంద్రతో కలిసి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో శనివారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. మార్చి 27 నుంచి ఏప్రిల్ 5 వరకు ఒంటిమిట్ట శ్రీ కోందండరామాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1న రాష్ట్ర పండుగగా శ్రీ సీతారాముల కల్యాణాన్ని తితిదే అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల ఐశ్వర్యాలు సమకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ధర్మ ప్రచారంలో భాగంగా తితిదే ప్రతి ఏడాది ఉగాది నాటికి పంచాంగాలను ముద్రించి అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాబోయే శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని ఆకర్షణీయంగా ముద్రించింది. పంచాంగాన్ని తితిదే ఆస్థాన సిద్దాంతి తంగిరాల వేంకటకృష్ణ పూర్ణ ప్రసాద్ సిద్దాంతి రచించారు. రాజాధి నవనాయకుల ఫలితాలతోపాటు రాశిఫలాలు, వధూవర గుణమేళనం, వివాహాది సుముహూర్త నిర్ణయాలు, తితిదేలో నిర్వహించే విశేష ఉత్సవాలు తదితర విషయాలను చక్కగా వివరించారు.

## శారద పీఠం భూములు కొనసాగింపు

**జలమండలికి కేటాయింపులు రద్దు**

**అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం**

హైదరాబాద్, కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.

# భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

**అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా**

**కలెక్టర్‌కు ఆదేశం**

**పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి28** : ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్ధించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు
అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరఫున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నాను. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను.
పేదల వెరిఫికేషన్ వేగంగా సాగుతోంది. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను పేదలకు చేసిన సేవ జిల్లా ప్రజానీకానికి తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీలకు నా నిబద్ధత తెలుసు. పేదల సంఘం పేరుతో సాగుతున్న భూదందా పై కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించారు. వాస్తవాలు కప్పి పుచ్చి అక్రమార్కులకు వంత పాడిన వారి గూర్చి ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది. భూదాన్ భూములు అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు. విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు.
నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అబివృద్ధి ధ్యేయంగా, పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా పని చేశాను. ఇకపై అంతే నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తాను. కలెక్టరేట్ పక్కనే ప్రభుత్వ స్థలంలో అమాయక పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి.. వారితో గుడిసెలు వేయించి పేదల సంఘం పేరుతో లక్షలు రూపాయలు వసూళ్లు చేసి చుట్టు పక్కల ప్రైవేట్ స్థలాల వారిపై దౌర్జన్యం చేస్తుంటే ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంది. దీనిని రాజకీయ దుమారంగా మార్చి పబ్బం గడుపుకోవాలని కొందరు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా అని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములు ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు. భూదాన్ భూములకు నకిలీ పట్టాలు ఇచ్చి పేదలతో గుడిసెలు వేయించి తీరా వారి అక్రమం బయటపడితే.. పేదల వద్ద లక్షలు రూపాయలు వసూళ్లు చేసిన ముఠాపై ప్రభుత్వం ఉదారంగా ఉండాలా ?చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఇదే అలుసుగా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవ్వవా? అని ప్రజలే ఆలోచన చేయాలి. భూదాన్ భూములు వ్యవహారంలో
అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ పక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్లు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను. పేదల సంఘం పేరుతో ఓ సంఘం చేసిన అరాచకం పై కమ్యూనిస్ట్ పార్టీలు వాస్తవాలు మాట్లాడారు. బాధ్యత లేని ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ మాత్రం పేదలను మోసం చేసిన వారిని కాపాడేలా హంగామా చేయడం రాజకీయ దిగజారుడుతనం అని మంత్రి తుమ్మల మండిపడ్డారు.

విలేకరులు కావలేను



తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
జన సంఘర్షణ దిన పత్రికలో పనిచేయుటకు
జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల
వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు అసక్తి, ఉత్సహం కలిగిన యువతి,
యువకులు కావలేను. సీనియర్‌లకు ప్రధాన్యత ఇవ్వబడును
వివరాలకు సంప్రదించండి 63050 26524

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co